# ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



హైదరాబాద్
24-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 8+10
సంపుటి: 01
సంచిక: 82

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## స్పీకర్ అనర్హత నోటీసులు

గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఉత్కంఠ

సమయం కోరుతున్న నేతలు

ఇప్పటికే ఎనిమిది మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై విచారణ పూర్తి

దానం, కడియం శ్రీహరికి స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ

ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం ఆలస్యంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ధిక్కరణ నోటీసులు

2లో

## బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు...

ముంబైకి దారి మళ్లింపు

బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

గల్ఫ్ ఎయిర్ విమానాన్ని ముంబైకి మళ్లించిన అధికారులు

ఈ-మెయిల్ ద్వారా ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన బెదిరింపు సందేశం

తనిఖీల అనంతరం హైదరాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అయిన విమానం



## పంచాయతీరాజ్ కమిషనరేట్‌కు రిజర్వేషన్ల జాబితాలు

నేడు ఎన్నికల సంఘానికి జాబితాలు... కొన్ని జిల్లాల్లో గెజిట్ నోటిఫికేషన్ జారీ

పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాల ప్రదర్శన

పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో నేడు విచారణ

ఎన్నికలకు సిద్ధమని తెలపనున్న రాష్ట్ర ప్రభుత్వం, ఎస్ఈసీ

హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన రిజర్వేషన్ల కసరత్తును కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు (డీపీఓలు) పూర్తి చేశారు. జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్, మహిళలకు కేటాయించిన స్థానాల వివరాలను ప్రకటించారు. రిజర్వేషన్ల వివరాలను ఆయా మండల కార్యాలయాల్లో అందుబాటులో ఉంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని

# గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

### మౌలిక వసతుల కల్పనపై రాజీ పడొద్దు

### అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

### మీర్‌ఖాన్‌పేటలో ఏర్పాట్ల పరిశీలన

రంగారెడ్డి జిల్లా: డిసెంబర్ 8, 9వ తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరు కాబోతున్నారని, అందువల్ల భద్రతా పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆయన గ్లోబల్ సమ్మిట్ జరిగే కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట సందర్శించారు. మధ్యాహ్నం హెలీకాప్టర్‌లో పుట్టపర్తి నుంచి ఫ్యూచర్‌సిటీ చేరుకున్న ఆయన.. అక్కడి నుంచి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.





## గ్యాస్ లీకై పేలుడు..

మంటలు అంటుకుని మహిళ సజీవ దహనం

కాపాడబోయిన తల్లిదండ్రులకు గాయాలు

పుట్టింట్లో పూజల కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన వైనం

రహ్మత్ నగర్ కమాన్ గల్లీలో ఘటన

2లో

# ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య

తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.

- మిగతా 2వ పేజీలో



## నేడు ఢిల్లీకి సీఎం

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రమాణ కార్యక్రమానికి హాజరు

హైదరాబాద్/వికారాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేడు ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీకి వెళ్లనున్న ఆయన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఆ కార్యక్రమం పూర్తి కాగానే ఆయన హైదరాబాద్‌కు వస్తారని, అక్కడి నుంచి వికారాబాద్ జిల్లా

## ఐబొమ్మ రవిని వారం రోజుల్లో బెయిల్‌పై తీసుకొస్తా

వైజాగ్ న్యాయవాది సలీం

ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్టయిన ఇమంది రవి

కేసు వాదించేందుకు రంగంలోకి దిగిన వైజాగ్ సీనియర్ న్యాయవాది

సికింద్రాబాద్‌లో సలీంతో భేటీ అయిన జాతీయ మానవ హక్కుల కమిటీ

## ఆర్టికల్ 240 పరిధిలోకి చండీగఢ్..

### దీంతో వెనక్కి తగ్గిన మోదీ సర్కారు

131వ రాజ్యాంగ సవరణకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన

పంజాబ్‌లోని అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత

ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడి



న్యూఢిల్లీ : చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తెచ్చేందుకు 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తేవడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నది.

2లో

## అడవిని విడిచిన ఆజాద్

డీజీపీ ఎదుట లొంగిపోయిన కొయ్యడ సాంబయ్య

దళసభ్యుడి నుంచి స్టేట్ కమిటీ సభ్యుడి వరకు ప్రస్థానం

మూడు దశాబ్దాలుగా అజ్ఞాతవాసం.. డీకేఎస్‌జెడ్‌సీలో కీలకం

ఆయన స్వస్థలం గోవిందరావుపేట మండలంలోని మొద్దులగూడెం

2లో

## గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా

# భద్రతా ఏర్పాట్లు

వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. గంటకు పైగా అక్కడ గడిపిన ముఖ్యమంత్రి సమ్మిట్ ఏర్పాట్ల గురించి తెలుసుకుని సలహాలు, సూచనలు ఇచ్చారు. 'సమ్మిట్‌కు ఫారరీచ్యన్%-% 500 కంపెనీల ప్రతినిధులు హాజరు కాబోతున్న సమయంలో ఏ చిన్న సమస్య కూడా ఉత్పన్నం కావొద్దు. మౌలిక వసతుల కల్పన విషయంలో రాజీ పడొద్దు. మూసీ ప్రక్షాళనలో భాగంగా శుభ్రం చేసిన నీటిని ఫ్యూచర్ సిటీ అవసరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలి..'అని ఆదేశించారు మీర్‌ఖాన్‌పేట నుంచి సమీపంలోని స్కిల్స్ యూనివర్సిటీకి చేరుకున్న సీఎం.. అక్కడ కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఏఫ్‌సీడీఓ కార్యాలయం నిర్మాణ పనులు పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని కోరారు. మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, గుర్తింపు కార్డులు లేని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని పోలీసులకు సూచించారు. ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితర నేతలు, కలెక్టర్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# గ్యాస్ లీకై పేలుడు..

వెంగళరావునగర్, నవంబర్ 23: వంటింట్లో సిలిండర్ నుంచి గ్యాస్ లీకై పేలుడు సంభవించింది. గ్యాస్ స్టౌ వెలిగిస్తుండగా..అప్పటికే గ్యాస్ లీకై ఉండటంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఓ మహిళ సజీవ దహనమవగా..కాపాడేందుకు యత్నించిన ఆమె తల్లిదండ్రులకు గాయాలయ్యాయి. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రహ్మత్ నగర్ కమాన్ గల్లీలో ఘటన చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. ధూల్‌పేట్‌కు చెందిన సోనుబాయి(36) రహ్మత్‌నగర్ కమాన్ గల్లీలోని తమ పుట్టింటికి వచ్చింది. ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం కోసం పుట్టింటివారి పిలుపుతో శనివారం ఇక్కడికి వచ్చింది. జీ ప్లస్ ఒన్‌లోని ఇంట్లో ఇల్లంతా బంధులతో కళకళలాడసాగింది. పిండి వంటలు వండేందుకు సోనుబాయి స్టౌ వెలిగించింది. అప్పటికే వంటిల్లు అంతా గ్యాస్‌తో నిండిపోయి ఉండటంతో ఒక్కసారిగా పెద్ద పేలుడుతో మంటలు చెలరేగాయి. సోనుబాయి ఆ మంటల్లో కాలిపోతూ ఆర్తనాదాలు చేస్తూ పరుగులు తీసింది. కళ్లెదుటే కన్నబిడ్డ మంటల్లో చిక్కుకోవడంతో కాపాడేందుకు యత్నించిన ఆమె తల్లిదండ్రులు, సోదరుడు అజయ్ గాయాలపాలయ్యారు. 90 శాతం కాలిన గాయాలతో సోనుబాయి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న మధురానగర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బం ది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయాలపాలైన ఆమె తల్లిదండ్రులను చికిత్స కోసం దవాఖానకు తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి**

గ్యాస్ లీకై మంటల్లో కాలిపోయిన బాధిత కుటుంబాన్ని వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మృతురాలి కుటుంబాని కి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని..ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు వైద్య సాయం అందించాలని కోరారు.

## ఐబొమ్మ రవిని వారం రోజుల్లో బెయిల్‌పై తీసుకొస్తా

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐబొమ్మ పైరసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయిన ఇమంది రవికి వారం రోజుల్లో బెయిల్ ఇప్పిస్తానని ఆయన తరఫు న్యాయవాది సలీం ధీమా వ్యక్తం చేశారు. ఈ కేసులో వాదించేందుకు వైజాగ్‌కు చెందిన సీనియర్ హైకోర్టు న్యాయవాది సలీం హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా శనివారం సికింద్రాబాద్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ ఆఫ్ ఇండియా బృందం ఆయనను ప్రత్యేకంగా కలిసింది. కమిటీ జాతీయ అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, జాతీయ కోశాధికారి తులసి, లీగల్ సలహాదారురాలు లక్ష్మిసౌజన్య, ఇతర సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం కటకం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. కేవలం వారం రోజుల్లోనే ఐబొమ్మ రవిని బెయిల్‌పై బయటకు తీసుకొస్తానని న్యాయవాది సలీం హామీ ఇచ్చారని తెలిపారు. రవి, తాను ఇద్దరూ వైజాగ్‌కు చెందినవారేనని, అందుకే అతడిని బయటకు తీసుకురావడానికి ఎలాంటి ఇబ్బందులనైనా ఎదుర్కొంటానని సలీం చెప్పినట్లు ఆయన వివరించారు.

## బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు...

బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది. బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న గల్ఫ్ ఎయిర్ విమానాన్ని అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ముంబైకి మళ్లించారు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. %+ఖీ%274 విమానంలో 154 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ ఐడీకి ఒక ఈ-మెయిల్ వచ్చింది. విమానంలో బాంబు పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. దీంతో, శనివారం రాత్రి 10:20 గంటలకు బహ్రెయిన్‌లో బయలుదేరి, ఆదివారం ఉదయం 4:55 గంటలకు హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిన విమానాన్ని ముంబైకి మళ్లించారు. అక్కడ విస్తృత తనిఖీల అనంతరం, విమానం ముంబై నుంచి బయలుదేరి ఉదయం 11:31 గంటలకు హైదరాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనపై గల్ఫ్ ఎయిర్ సంస్థ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని ముంబైకి మళ్లించినట్లు తెలిపింది. సంబంధిత అధికారులు అవసరమైన భద్రతా నిబంధనలను పూర్తి చేసిన తర్వాత, విమానం సురక్షితంగా హైదరాబాద్‌కు చేరుకుందని వివరించింది. హైదరాబాద్ విమానాశ్రయాలకు ఇలాంటి బాంబు బెదిరింపులు రావడం ఇటీవల కాలంలో ఇది మూడోసారి. గత జూన్ నెలలో ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి వస్తున్న లుఫ్తాన్సా విమానానికి కూడా ఇలాగే బాంబు బెదిరింపు రావడంతో దానిని వెనక్కి పంపించారు. అదే నెలలో బేగంపేట విమానాశ్రయానికి కూడా బెదిరింపు రాగా, అది నకిలీదని తేలింది.

# నేడు ఢిల్లీకి సీఎం

(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటకు వెళ్లి సైనిక్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తారని సీఎంవో కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే కొడంగల్ నియోజకవర్గంలోని ఎన్కేపల్లి గేటు సమీపంలో అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించబోయే మధ్యాహ్న భోజనం కిచెన్‌షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేయడంతోపాటు అక్కడే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు ప్రతీక్‌జైన్, సిక్తా పట్నాయక్, వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా, సీఎంఈఓ అధికారి వాసుదేవరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# స్పీకర్ అనర్హత నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తనకు స్పీకర్ పంపిన అనర్హత నోటీసులపై స్పందించేందుకు మరికొంత గడువు కావాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగేందర్, ఎన్నికల్లో తమ పార్టీ తరఫున గెలిచి, కాంగ్రెస్‌లో చేరారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు స్పీకర్ ఆయనకు నోటీసులు జారీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, 2024లో కాంగ్రెస్‌లోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, కృష్ణ మోహన్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకటరావుల పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వ్‌లో పెట్టారు. తాజాగా దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు నవంబర్ 20న స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ చేసి, నవంబర్ 23లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అయితే, కడియం శ్రీహరి తర్వాత ఇప్పుడు దానం నాగేందర్ కూడా గడువు కోరారు. తాము పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని ఈ ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. కానీ, నాగేందర్ కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేసిన విషయాన్ని, తన కుమార్తె కావ్య తరఫున కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసిన విషయాన్ని బీఆర్ఎస్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లింది.

## పంచాయతీరాజ్ కమిషనరేట్‌కు

# రిజర్వేషన్ల జాబితాలు

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీరాజ్‌శాఖ జారీ చేసిన జీవో 46లోని మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే కొన్నిచోట్ల గ్రామాలవారీగా జాబితాలు ప్రకటించగా మరికొన్ని చోట్ల ప్రకటనకు రంగం సిద్ధమైంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించి జిల్లాలవారీగా ఖరారైన రిజర్వేషన్ల జాబితాలు హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనరేట్‌లో అందజేస్తున్నారు. డీపీఓలు స్వయంగా వచ్చి సీల్డ్‌కవర్లో రిజర్వేషన్ల జాబితాలను అప్పగిస్తున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల నుంచి రిజర్వేషన్ల జాబితాలు చేరగా మరికొన్ని జిల్లాల నుంచి సోమవారం అందనున్నాయి. అన్ని జిల్లాల నుంచి జాబితాలు వచ్చాక వాటిని పరిశీలించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) పీఆర్‌అధికారులు నేడు అందజేయనున్నారు. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే కలెక్టర్లు రిజర్వేషన్లకు సంబంధించి గెజిట్‌నోటిఫికేషన్లు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన కేసు సోమవారం హైకోర్టులో విచారణకు రానున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని, పంచాయతీల్లో 50 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసి జీవోలు కూడా ఇచ్చామని హైకోర్టుకు పీఆర్, ఆర్థిక శాఖ వివరించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు కసరత్తు పూర్తి చేశామని తెలియజేయనుంది.

**తేలిన ఓటర్ల లెక్క**

రాష్ట్రంలో గ్రామీణ ఓటర్ల లెక్క కూడా తేలింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 1,67,03,173 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుష ఓటర్లు 81,65,899 మంది, మహిళా ఓటర్లు 85,36,770 మంది ఉండగా ఇతరులు 504 మంది ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలవారీగా వార్డుల విభజన, ఓటర్ల తుది జాబితాను అధికారులు విడుదల చేశారు. ఓటర్ల జాబితాలో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి అధికారులు పరిష్కరించారు. ఆదివారం గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ఫొటోలతో కూడిన తుది ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 1,12,474 పోలింగ్‌స్టేషన్లు, 15,522 పోలింగ్‌ప్రాంతాలను గుర్తించారు. రాష్ట్రంలో 565 మండలాల్లోని 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం సూత్రపాయంగా నిర్ణయం తీసుకుంది. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు వెబ్ కాస్టింగ్‌కు అధిక ప్రాధాన్యమివ్వనుంది. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నిఘా ఉంచేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు, లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహణ కోసం జిల్లాలవారీగా టెండర్లు ఆహ్వానించింది. ఈ మేరకు జిల్లాలవారీగా నోటిఫికేషన్లు జారీ చేసింది. జిల్లాలవారీగా వెబ్‌కాస్టింగ్‌సెంటర్ల వివరాలు కూడా పీఆర్‌కమిషనరేట్‌కు చేరినట్లు తెలిసింది.

# అడవిని విడిచిన ఆజాద్

(మొదటి పేజీ తరువాయి)



వరంగల్ : మావోయిస్టు పార్టీ నేత కొయ్యడ సాంబయ్య అలియాస్ గోపన్న, ఆజాద్ అడవిబాట విడిచారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన ఆయన బీకే%-%ఎఎస్ఆర్ డివిజనల్ కమిటీ కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వ్యవహరించగా, శనివారం 37మంది సహచరులతో కలిసి రాష్ట్ర డీజీపీ ఎదుట లొంగిపోయాడు. మూడు దశాబ్దాలపాటు మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో పనిచేసిన ఆయన చివరకు జనజీవన స్రవంతిలో కలవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్లు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న ఆయుధాలతో సహా తమ టీమ్‌తో లొంగిపోవడంతో.. ఆజాద్ కూడా లొంగిపోవడానికి ప్రయత్నించినట్టు తెలిసింది. ఈ నెల 15న ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఈయనను స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కూడా ప్రచారం జరిగింది. ఒక దశలో 16నే ఆయన పోలీసులకు లొంగిపోయారన్నది కూడా వైరల్ అయ్యింది. వీటిపై స్పందించిన ఆజాద్ తండ్రి సమ్మయ్య తన కుమారుడికి ఎలాంటి హానీ తలపెట్టవద్దని, అరెస్ట్ చేసి అప్పగించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆజాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారా? లేక ఆయన లొంగిపోయారా? అన్న చర్చ జరుగుతుండగా.. డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయారన్న ప్రకటనతో సస్పెన్స్‌కు తెరపడింది. ఇదిలా ఉండగా ఉమ్మడి వరంగల్‌కు చెందిన పలువురు ఎన్‌కౌంటర్లలో మృతిచెందగా, కొందరు లొంగిపోయారు. ప్రస్తుతం బడే దామోదర్ అలియాస్ చొక్కారావుతో పాటు మరో 16 మందికి పైగా అజ్ఞాతంలో ఉన్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి.

**మూడు దశాబ్దాలుగా అజ్ఞాతవాసం..**

20 ఏళ్ల వయసులో పీపుల్స్‌వార్ గ్రూపులో చేరిన కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ మూడు దశాబ్దాలపాటు అజ్ఞాతంలో గడిపారు. దళసభ్యుడి నుంచి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, బీకే ఏఎస్ఆర్ డివిజనల్ కమిటీ కార్యదర్శిగా ఎదిగారు. దండకారణ్యం స్పెషల్ జోన్‌లో కీలకంగా వ్యవహరించిన ఈయనపై 50కి పైగా కేసులు ఉన్నాయి. తెలంగాణ %-% ఛత్తీస్‌గఢ్ సరిహద్దు, ఏఓబీలోనూ పని చేసినట్లు పోలీసు రికార్డులోకెక్కగా, ఎన్ఐఏ హిట్‌లిస్టులో కూడా ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ%-% ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేయడానికి కేడర్‌కు శిక్షణ, ఆయుధాల సరఫరా వంటి పనులు చేయడంతోపాటు కొత్త రిక్రూట్‌మెంట్ బాధ్యతలు నిర్వహించారన్న పేరుంది. ఈ క్రమంలో దండకారణ్యంలో ఎన్‌కౌంటర్లు జరిగినప్పుడల్లా ఈయన పేరు వినిపించింది.

# ఆర్టికల్ 240 పరిధిలోకి చండీగఢ్..

ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది. దీంతో పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి రాజధాని చండీగఢ్ పరోక్షంగా కేంద్రం చేతిలోకి వెళ్లిపోతుంది. లోక్‌సభ, రాజ్యసభ బులెటిన్‌లు కూడా సవరణ విషయాన్ని చూపడంతో వివాదం ప్రారంభమైంది. ఈ అధికరణ ద్వారా కేంద్ర పాలిత ప్రాంతాలకు నిబంధనలు రూపొందించడానికి, వాటి కోసం నేరుగా చట్టాలు చేయడానికి రాష్ట్రపతికి అధికారం లభిస్తుంది. బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్టు ప్రచారం జరిగింది. దీనిపై పంజాబ్‌లోని అధికార, విపక్ష పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్రతిపాదన స్వతంత్ర నిర్వాహకుడికి తలుపులు తెరిచినట్టేనని వ్యాఖ్యానించాయి. దీనిపై కేంద్రం స్పందిస్తూ చండీగఢ్ చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన మాత్రమే తమ వద్ద ఉందని, దీనిపై తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. దీనిపై తాము ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అందరు నేతలతో చర్చించిన తర్వాతే దీనిపై సరైన నిర్ణయం తీసుకుంటామని, చండీగఢ్ ఆశలను పరిగణనలోకి తీసుకుంటామని హోం శాఖ స్పష్టం చేసింది. చండీగఢ్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే యోచన తమకు లేదని పేర్కొంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా క్రూరమైన కుట్ర అని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు.

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

(మొదటి పేజీ తరువాయి)

హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.


# నేడు ఢిల్లీకి సీఎం

(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటకు వెళ్లి సైనిక్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తారని సీఎంవో కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే కొడంగల్ నియోజకవర్గంలోని ఎన్కేపల్లి గేటు సమీపంలో అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించబోయే మధ్యాహ్న భోజనం కిచెన్‌షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేయడంతోపాటు అక్కడే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు ప్రతీక్‌జైన్, సిక్తా పట్నాయక్, వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా, సీఎంఈఓ అధికారి వాసుదేవరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# వయసుతో సంబంధం లేకుండా క్రీడలు ఆడాలి

## ర్యాంకుల కోసం తాపత్రయపడే తల్లిదండ్రుల ఆలోచనలు మారాలి

## ప్రతి విద్యార్థి ఆటల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి...

### ప్రతి విద్యార్థికి చదువుతోపాటు శారీరక, మానసిక దృఢత్వం చాలా ముఖ్యం...

### 69 వ రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి....





**చౌటుప్పల్.నవంబర్ 23. ప్రభాత సూర్య :** ర్యాంకుల కోసం తాపత్రయపడే తల్లిదండ్రుల ఆలోచన విధానాలలో మార్పు రావాలని, విద్యార్థులు క్రీడల్లో రాణించి జీవితాలను గెలిచే విధంగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలను ఆదివారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల ఖోఖో క్రీడాకారులతో గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని క్రీడల విషయంలో పిల్లలకు సరైన ప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. క్రిడల ద్వారా అనారోగ్యానికి గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడల్లో పాల్గొనే క్రీడా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉన్నాయని నిర్వాహకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ, మండల విద్యాధికారి ఈ గురువారావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ, రంగారెడ్డి జిల్లా కమిటీ....

## కొత్త నియామక పత్రాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరిశంకర్ గౌడ్ ...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ రంగారెడ్డి జిల్లా కొత్త నియామకాలలో ఎంపికైన నాయకులు ఆదివారం ఉప్పల్ లో టిఆర్ పి కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి సుధగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్, అలాగే ఇతర జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ బలోపేతం, డిజిటల్ విస్తరణ, సోషల్ మీడియా శక్తివంతం, గ్రామ స్థాయి కార్యకలాపాల వేగవంతం వంటి కీలక అంశాలు మాట్లాడి టిఆర్ పి జిల్లాలో బలోపేతం చేయాలని అన్నారు. కొత్తగా పార్టీ పదవిలో నియమితులైన నాయకులకు పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజలతో అనుసంధానం, బాధ్యతలపై తీన్మార్ మల్లన్న స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నాయకులు, హెూదాలునాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా బీమాగొని మహేష్ గౌడ్, మింగని నర్సింగ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడుగా పొనుగోటి సందీప్, ఉపాధ్యక్షుడిగామద్దగుడెం జనార్దన్ ముదిరాజ్, అధికార ప్రతినిధిలుగా బొంగు వెంకటేష్ గౌడ్, సబ్బరి గారి రాజు, సహాయక కార్యదర్శు లుగా శాగంటి శ్రీనివాస్, నారబత్తుల లింగాచారి, అలే వీరభద్రయ్య, మీడియా ఇన్చార్జిగా తేళ్ల ప్రశాంత్, మహిళా నాయకురాలు: రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బండారు విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, కార్యదర్శిగా దాస్యం మౌనిక, రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు వనుము పద్మ, నియామక పత్రాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి ప్రశాంత్, వినయ, కొమురయ్య, డానీ, టిఆర్ పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని సందర్శించిన సిపిఐ బృందం

## హాస్టల్ పక్కన మురికినీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్





**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 23( ప్రభాత సూర్య):** వసతి గృహాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలకేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని సిపిఐ నాయకుల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో మరుగుదొడ్లకు ఏర్పాటు చేసిన తలుపులు విరిగి ఉండడాన్ని గమనించారు. అంతేకాకుండా మరుగుదొడ్లు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన రావడం గమనించి హాస్టల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా గతంలో పాఠశాలలకు వెళ్లేందుకు హాస్టల్ విద్యార్థుల కోసం కలెక్టర్ ఇచ్చిన సైకిళ్ళు నిరుపయోగంగా ఉండి పాడైపోవడంతో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల ద్వారా వినియోగంలోకి తేవాలని చెప్పారు. అంతేకాకుండా హాస్టల్ భవనానికి ఎదురుగా గ్రామం నుండి వస్తున్న మురికి నీళ్లు భారీగా నిల్వ ఉండడంతో భరించలేని దుర్వాసన దోమలతో విద్యార్థులు చుట్టుపక్కల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ నాయకులు అన్నారు. దీంతో విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని వెంటనే మురుగు నీరు వెళ్లేందుకు శాశ్వత ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దత్తత తీసుకున్న హాస్టల్లో శుభ్రత నిర్వహించడం లేదని మరోసారి జిల్లా కలెక్టర్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు వీరమళ్ళ యాదయ్య, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, ఈద మల్లయ్య,గడ్డం యాదగిరి, ఎర్రోల్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా మొడెపల్లి మల్లయ్య నియామకం

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### దేశవ్యాప్తంగా ఒకే వృత్తి చేసే దోబీలకు భిన్న రిజర్వేషన్లా – గోపి రజక

**కొత్తగూడెం, నవంబర్ 23( ప్రభాత సూర్య):** కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రజక కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీకి చెందిన మొడెపల్లి మల్లయ్య, మొడెపల్లి నర్సయ్య ని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక వారికి నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా జాతి ప్రయోజనాలకోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తామని వారన్నారు. నూతన అధ్యక్షులు మల్లయ్య కి రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే వృత్తి చేస్తున్న ఏకైక కులం దోబీలని కాబట్టి దేశవ్యాప్తంగా భిన్న రిజర్వేషన్లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక విద్యా ఉద్యోగ రంగాల్లో అసమానతలు ఏర్పడే అవకాశం ఉందని కాబట్టి తెలుగు రాష్ట్రాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో దర్మరాజుల,వెంకట నారాయణ,మారెపల్లి రవి , సత్యమ్మ,కనకాల వసంతరావు, పుల్లారావు ,నిమ్మటురి రామారావు , మహిళలు , వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్



మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ లో నీ శిల్పారామం లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్తన్గా "గాంధీ శిల్ప బజార్" హస్తకళా ఉత్సవం నిర్వహిస్తున్నారు. తోలు బొమ్మలు, ఇమిటేషన్ జ్యువలరీ, జారీ జర్దోసి, ఎంబ్రాయిడరీ, టటింగ్ లేస్,బాబిన్ లేస్, టై మరియు డై , కొండపల్లి బొమ్మలు, హ్యాండ్ బాగ్స్ , మరిఎన్నో హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. ఆదివారం శ్రీ చంద్ర కళా నిలయం గురువర్యులు శ్రీ సంతోష్ పెరుమాండ్ల శశిహాయ్ బృందం చే పేరిణి లాస్యం అంశాలను ప్రదర్శించారు. పుష్పాంజలి, వినాయక గద్యం, సంధ్య తాండవం, బ్రహ్మ గద్య, శబ్ద పల్లవి, వాణి గణపతిమ్, రామదాసు కీర్తన, గణపతి దేవరం అంశాలను శ్రీవల్లి, ప్రజ్ఞ, శ్రీవాణి, సింధూశ్రీ, నక్షత్ర, త్రివేణి, కృతి, ప్రవస్తి, మనోజ్ఞ, రమ్య శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సైబరాబాద్ లో వీకెండ్-స్పెషల్ డ్రంక్ & డ్రైవ్

## 424 మందిపై కేసులు.....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 424 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 300 ద్విచక్ర వాహనదారులు, 18 ఆటోలు, 99 కార్లు, 7 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 361 మంది 35 mg/100 ml నుంచి 200 mg/100 ml మధ్య, 43 మంది 201 mg/100 ml నుంచి 300 mg/100 ఎశ్రీ% మధ్య, 20 మంది 301 mg/100 ml నుంచి 550 mg/100 ml మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత -2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హెూమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. లి ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది...... (గత వారం) (17.11.2025%-%22.11.2025)లో మొత్తం 358 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 304 మందికి జరిమానా, 22 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 32 మందికి జరిమానా, జైలు శిక్ష విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.





# ప్రతి విద్యార్థికి చదువు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం ముఖ్యం








**మేం చదువుకునే రోజుల్లో ప్రభుత్వ బడుల్లో తరగతి గదులు సరిగా లేవు చెట్లకిందే చదువుకునేవాళ్ళం, సరైన సౌకర్యాలు లేవు**

**ఇప్పుడు సౌకర్యాలు కల్పిస్తున్నాం చదివే బాధ్యత మీపై పెరిగింది**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్ చార్జీలను పెంచింది**

**నాణ్యమైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది**

**సర్వేల్ గురుకుల విద్యాలయంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**నారాయణపూర్, నవంబర్ 23( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని సర్వేలు గురుకుల విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఎమ్మెల్సీ వాణిదేవి తో కలిసి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, భూదానోద్యమ నాయకుడు సర్వేలు గురుకుల విద్యాలయ స్థలదాత మద్ది నారాయణరెడ్డి కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... సర్వేల్ విద్యాలయానికి చేరుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విద్యార్థులు విద్యాలయ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు.. సరస్వతి పూజ అనంతరం కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు... సర్వేలు గురుకుల విద్యాలయంలో భవనాలు నిర్మించి వాటిలో సరైన ఫర్నిచర్ లేని సందర్భంలో తాను ఇన్సియేటివ్ తీసుకొని ఫర్నిచర్ కల్పించామని గుర్తు చేశారు... సర్వేలు గురుకుల విద్యాలయంలో చదివిన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని అన్నారు...తాము చదువుకునే రోజుల్లో మీకున్న సౌకర్యాలు మాకు లేవని,తరగతిగదులు లేక చెట్ల కింద కూర్చొని చదువుకునే వాళ్ళమని నాటి రోజులను గుర్తు చేసుకున్నారు... ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ తల్లిదండ్రులతోపాటు ఈ ప్రాంత పేరు నిలబెట్టాలని అభిలషించారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలో మెస్ చార్జీలను పెంచిందని, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తున్నామని అన్నారు.ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ శారీరక దారుఢ్యం అవసరమని అప్పుడే సమాజంలో మనగలుగుతారని అన్నారు... సర్వేల్ గురుకుల విద్యాలయం దేశంలోనే మొట్టమొదటి గురుకుల విద్యాలయం మన మునుగోడు నియోజకవర్గంలో ఉండడం నిజంగా మనకు గర్వకారణం అన్నారు...ఈ కార్యక్రమంలో దివంగత మాజీ ప్రధాని కూతురు ఎమ్మెల్సీ వాణి దేవి , ఆయన కుమారుడు ప్రభాకర్ రావు , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, గురుకుల సెక్రటరీ రమణ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ , గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి , సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు...

# బీఎస్పీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : బహుజన సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం అయ్యారు. రంగారెడ్డి జిల్లా అద్యక్షులు దొడ్డి. శ్రీనివాస్ , జిల్లా ఇంచార్జ్.రవికుమార్ ముదిరాజ్ లు నియమించారు. ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పజెప్పినందుకు మాజి ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షురాలు మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాహీం శేఖర్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బి. రవికుమార్ ముదిరాజ్, శేరిలింగంపల్లి అధ్యక్షుడు నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపాడు. తన పై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు: అందరి సలహాలు, సూచలు తీసుకుని పార్టీని బలోపేతంచేస్తానాని, వారి నమ్మకాన్ని నిలబెడతానన్నారు. ఈకార్యక్రమ%శీ%లో చందానగర్ డివిజన్ అధ్యక్షులు కే. శేఖర్, హఫీజ్ పేట్ అధ్యక్షురాలు వై లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాధవ్, చిన్న, శ్రీనివాస్, మాలకొండయ్యా, రాణి, సుశీల, చంద్రయ్య,, నరెందర్ రెడ్డి, కే.రమాదేవి, నరసమ్మ, నాణేశ్వరరావు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, బి. లక్ష్మణ్, పి.నాగమణి,.లీల, రమా, రామమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత నీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 23( ప్రభాత సూర్య ):** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా నియమితులైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు,బడుగు బలహీన వర్గాల మునుగోడు నియోజకవర్గ బీసీ నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నా కైలాష్ నేత ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,వీరాభిమాని షేక్ కైసర్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పున్నా కైలాష్ నేతను నియమించిందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనగాం కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి పాల్గొన్నారు..





## ప్రజానాట్యమండలి మహాసభలను జయప్రదం చేయండి

**పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. నాగభూషణం**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 23:** ప్రజానాట్యమండలి సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు సంగారెడ్డిలో డిసెంబర్ 21, 22 తేదీల్లో జరిగే సభలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ. నాగభూషణం పిలుపునిచ్చారు. ఆదివారం సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో కవులు కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ. నాగభూషణం హాజరై మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళ కోసం కాదు! కళ ప్రజల కోసం !! కళ ప్రగతి కోసం!! అనే నినాదంతో పనిచేస్తుందని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రజానాట్యమండలి నిరంతరం ప్రజల కష్టాలను కారణాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కనుమరుగవుతున్న జానపద కళారూపాల పరిరక్షణకు ప్రజానాట్యమండలి నడుం బిగించడం ఆ కళారూపాలు కాపాడడంలో ప్రజానాట్యమనలి మరింత చురుకుగా పనిచేయాల్సిన బాధ్యత ప్రజానాట్యమండలి పై ఉందన్నారు. ప్రజానాట్యమండలి సంగారెడ్డి జిల్లా మహాసభలు డిసెంబర్ 21, 22 తేదీల్లో సంగారెడ్డిలో జరుగుతున్న ఈ మహాసభలకు కవులు, కళాకారులు మేధావులు సహాయ సహకారాలు అందించాలని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, రచయితలు భాష శేఖర్, బాలరాజ్, దుర్గేష్, గాయకులు రాజు, డెవలప్ సత్యనారాయణ, కృష్ణ, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**




**భువనగిరి, నవంబర్ 23( ప్రభాత సూర్య ):** ఇండ్లులేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి ఉండడానికి ఇల్లు, పని చేసుకోని జీవించడానికి ఉపాధి, కట్టుకోవడానికి గుడ్డలు ఇవ్వాలని ఉన్న ఇంకా 30 శాతం మందికిపైగా ఈ మూడు అందడం లేదని అన్నారు. అనాజిపురం గ్రామంలో చాలామందికి ఇండ్లు ఇళ్ల స్థలాలు లేవని ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. అన్ని అర్హతలు ఉన్న ఇందిరమ్మ చాలా మందికి ఇవ్వలేదని అన్నారు. ఒక్కొక్క బడా పెట్టుబడిదారులకు భూస్వాములకు వేలాది గజాలలో మేడల మీద మేడలు ఉంటే పేదోడికి మాత్రం పూరి గుడిసె కూడా లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ ఈ స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలా కుటుంబాలు అసలు భూమికే నోచుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము భువనగిరి మండలంలో భూ పంపిణీషణ ఎత్తివేసి భూమిలేని పేదలందరికీ ప్రభుత్వ భూములను పెంచాలని సూచించారు. రానున్న కాలంలో గ్రామంలో ప్రజలు పడుతున్న కష్టాల పైన, మౌలిక సమస్యల పైన సిపిఎం ఆధ్వర్యంలో సమరశీల ఉద్యమాలు చేపడతామని నర్సింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , నాయకులు పిట్టల వెంకటేష్ , గంగనబోయిన మల్లయ్య, వెంకట్ స్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం కి అనూహ్య స్పందన..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి నగర్ కాలని లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్న లక్ష్మి నగర్ కాలని వాసులకు, ఆరోగ్య పరీక్షలు చేయించు కున్న 374 మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి డాక్టర్లు సూచనలు చేసారు. ఈ వైద్య శిబిరాని నిర్వహించుటకు సహకరించిన మోహన్ ముదిరాజ్ కి, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు మా వెన్నంటె ఉండి నడిపించిన శేరిలింగంపల్లి ఏం.ఎల్.ఏ అరెకపూడి గాంధి కి , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మువ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ , రఘునాథ్ రెడ్డి , గంగాధర్ రావు , బాలు నాయుడు కి,శ్రీమతి మేక సరిత , ఏ.యెన్.దుర్గా రావు , వీరేందర్ గౌడ్ , తిరుపతి కి, ఖాజా, ఉత్తమ్ , ఆకుల లక్ష్మణ్, కిరణ్ యాదవ్ కి, శ్రీమతి రోజ, శ్రీ గోపరాజు శ్రీనివాస్ , శ్రీమతి బొబ్బా నవతా రెడ్డి, శ్రీమతి విమల ,ఆర్. వెంకటేశ్వర్లు ,మాతో గత నాలుగు సంవత్సరాలుగా కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్స్ కి, వైద్య సిబ్బందికి, వారి ఉద్యోగులకు, గత 20 సంవత్సరాలుగా మా వెన్నంటే ఉండి నడిపిస్తున్న మన మియాపూర్ డి ఎస్ ఆర్ కె టీమ్ సభ్యులకు, భాషా, రవి ,రాంబాబు ,పరమేష్ ,సుబ్బారావు ,ఎస్.శ్రీనివాస్ , రాజేంద్ర ప్రసాద్ , నాయుడు , చలపతి రావు ,ఆలపాటి శివాజి , వి.లక్ష్మణరావు ,ఎస్.ఎస్.ఆర్.సి, మూర్తి , వెంకట్ రావు , కర్రా మూర్తి , దోనేపూడి శ్రీధర్ , కృష్ణ కిషోర్ , సి. శ్రీనివాసులు ,నరసింహారావు ,కామేశ్వర రావు ,చక్రపాణి , సుధీర్ ,పోపూరి మధు , మేడికొండ సురేష్ ,కర్రి నాని ,భార్గవ్ ,శ్రీ రామ్ ,హనుమంతు , అశోక్ , రాజేష్ ,ముఖ్యంగా లక్ష్మి నగర్ కాలని ముఖ్యులు శ్రీధర్ , రామి రెడ్డి , మహిపాల్ , రాజు , నరేందర్ , వీరభద్ర రావు , ప్రవీణ్ , నరేశ్ అలాగే మా తో పాటు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు అను నిత్యం ఎంతో కష్టపడిన ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు మా సోదర సమానులు అయిన వినోద్ చౌదరి, రాకేష్ చౌదరి, రావిళ్ళ శ్రీను చౌదరి, శ్రీకాంత్, పెదబాబు, ఎస్. ప్రసాద్, కిలారి ప్రసాద్, సంతోష్, నరేష్ (నాని) తులసి, రాజేష్, శ్రీ మధు సూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, రాజేష్ చౌదరి, రాము, లక్ష్మణ్, జేశ్వంత్, బాలు, చిన్న, మోహన్ రావు, శ్రీకాంత్, రవి మన ప్రసాద్స్ ఫౌండేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు. మీ సహకారానికి ధన్యవాదాలు. అలాగే బిగ్ టీవీ యాజమాన్యం కి, బాణం టీవీ యాజమాన్యం కి అలాగే చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవి కుమార్ , చేతన ఫౌండేషన్ సభ్యులు అందరికి , లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మంజీర సభ్యులు అందరికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.సేవే లక్ష్యం-సేవే ముఖ్యం గా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి మీ అందరి సహకారం అందించాలని డి ఎస్ ఆర్ కె ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, చేతన ఫౌండేషన్ సభ్యులు లీలా ప్రసాద్ డైరెక్టర్ ప్రసాద్స్ ఫౌండేషన్నే, చేతన ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.



# మహిళల గౌరవం నిలబడాలని ఇందిరమ్మ చీరలు పంపిణీ

**గట్టుపల్ ప్రభాత సూర్య నవంబర్ 23:**గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన గట్టుపల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్ మాట్లాడుతూ .మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఈకార్యక్రమంలో గట్టుపల్.సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూర్ మహ్మద్ మాజీ ఎంపీటీసీ చాపల మారయ్య మాజీ సర్పంచ్ దెందే బీరప్ప మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు టేకుమట్ల శ్రీరాములు. చలమల యాదగిరి రెడ్డి భీమనపల్లి లింగస్వామి భీమనపల్లి నరసింహ .ఓ బీ. భీమనపల్లి పారిజాత. వి ఓ ఏ. రిజ్వాన స్వరాజ్యం.మహిళా సంఘాల గ్రూపు లీడర్లు గ్రామ ప్రజలు.తదిపర్లు పాల్గొన్నారు

# ముదిరాజు సోదరుల మనసు గెలుచుకున్న మనసున్న మారాజు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**గట్టుపల్ ప్రభాత సూర్య నవంబర్ 23:**గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన.ముదిరాజు సోదరులు తమ గ్రామంలో ఒక ముదిరాజు సంఘ భవనం కావాలని వారు కోరుకున్నప్పటికీ, వారి కళకళగా ఉన్న తరుణంలో.. నేడు రాజగోపాల్ రెడ్డి ని కలిసి తమకు ముదిరాజ్ సంఘం కావాలని అడగగానే వెంటనే స్పందించి ఎస్డిఎఫ్ నిధుల కింద 5 (లక్షల) రూపాయలను మంజూరు చేయడం జరిగింది.రాజగోపాల్ రెడ్డి కి ముదిరాజ్ సోదర తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల సేవాదళ్ అధ్యక్షుడు.రావుల పర్వతాలు.పరసగొని యాదగిరి, గంగదేవి అనిల్, గంగదేవి రవి, చాపల రమేష్ ,వనం సాయి, వనం వెంకటేష్, గంగన బోయిన శివ, గంగన బోయిన మహేష్, తదితరులు పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగినది.

# ఎస్తేరా అడ్వాన్సడ్ ఎస్తేటిక్ స్కిన్ కేర్ క్లినిక్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం నగరం మమత హాస్పిటల్ సమీపంలో ఎస్తేరా అడ్వాన్సడ్ ఎస్తేటిక్ స్కిన్ కేర్ క్లినిక్ ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు డాక్టర్ సౌమ్య వర మాట్లాడుతూ మా బ్యూటీపార్లర్ నందు ఖమ్మం నగర ప్రజలకు అత్యాధునికమైన సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై రాజమణి వర - సుశీల తదితరులు పాల్గొన్నారు.







# పంతంగిలో రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే

ర్యాంకుల కోసం తాపత్రయపడే తల్లిదండ్రుల ఆలోచనలు మారాలి

వయసుతో సంబంధం లేకుండా క్రీడలు ఆడాలి

విద్యార్థులు ఆటలాడాలి.. జీవితాలను గెలవాలి...

ప్రతి విద్యార్థి ఆటల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి...

ప్రతి విద్యార్థికి చదువుతోపాటు శారీరక, మానసిక దృఢత్వం చాలా ముఖ్యం...

పంతంగిలో రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలు ప్రారంభం...

69 వ రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి....

**చౌటుప్పల్.నవంబర్ 23. ప్రభాత సూర్య :** ర్యాంకుల కోసం తాపత్రయపడే తల్లిదండ్రుల ఆలోచన విధానాలలో మార్పు రావాలని, విద్యార్థులు క్రీడల్లో రాణించి జీవితాలను గెలిచే విధంగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలను ఆదివారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల ఖోఖో క్రీడాకారులతో గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని క్రీడల విషయంలో పిల్లలకు సరైన ప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని తెలిపారు.క్రిడల ద్వారా అనారోగ్యానికి



గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడల్లో పాల్గొనే క్రీడా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉన్నాయని నిర్వాహకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరబాయి, జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ,మండల విద్యాధికారి ఈ గురువారావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ఎస్ జి ఎఫ్ బోరింగ్ జిల్లా కార్యదర్శి కందడి దశరథ రెడ్డి, రాష్ట్ర అబ్జర్వర్స్ వాసం నవీన్, పులి కిషోర్, రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, పంతంగి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, క్రీడా పోటీల నిర్వాహకులు పొన్నగాని కృష్ణమూర్తి, పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, బోయ అంబేద్కర్, తూర్పుంటి రవి లింగారెడ్డి, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో 46 డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి :

## తుమ్మల యుగంధర్

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం 46 డివిజన్ జూబ్లీ పురలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో శరత్ మాక్సిజన్ కంటే ఆసుపత్రి, శ్రీ సాయిరాం హాస్పిటల్స్, మరియు శ్రీ సాయి కేర్ డెంటల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆహార అలవాట్లను సమీక్షించుకోవాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి అని వారు కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లను అభినందించారు. దీనికి సహకరించిన హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రజలు వైద్య సదుపాయం పొందారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని సదుద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, గతంలో కూడా చాలాసార్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని వారు



తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా హాస్పిటల్స్ నందు చేపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్పిటల్స్ సిబ్బంది, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగాండ్ల దీపక్ చౌదరి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు నాలం సతీష్, సింగం అంజయ్య, తొగరు భాస్కర్, భోజడ్ల సత్యనారాయణ, దయ్యాల నాగేశ్వరరావు బాల్దే నాగేశ్వరరావు, కాటం కొమరయ్య, జెట్ట కృష్ణయ్య, కాటం యాదయ్య, ఎమ్మే రామకృష్ణ, గోనెల రవిశంకర్ కన్నం రమేష్, అల్లె సాయికిరణ్, సుదగాని మల్లికార్జున్, గర్కకోటి నారాయణ, ఊటుకూరి ఆంజనేయులు, వేముల విజయ్, కర్రె వినోద్, కాసం శ్రీకాంత్, ఎరుకన బోయిన వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ మియా, కేసోజు వీరాచారి వెలిశాల వెంకటేశ్వర్లు, షేక్ నజీర్, షరీఫ్, మోటె జగదీష్, బచ్చసాయి, బండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ యూనియన్ అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా





**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** నేలకొండపల్లి మండల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ యూనియన్ అధ్యక్షుడిగా అనాసాగరం గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా ఎన్నికైనారు. నేలకొండపల్లి లో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో 30 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా ప్రదాన కార్యదర్శి గా అమరగాని వీరస్వామి కోశాధికారి గా దేవరపల్లి భూపతిరెడ్డి ఉపాధ్యాక్షులు గా గంజికుంట్ల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగులు మీరా మాట్లాడుతూ నేలకొండపల్లి మండలం లో పనిచేసే ప్రతి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కి సభ్యత్వం అందజేస్తామని లేబర్ కార్డులు ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎలక్ట్రిషియన్ లు పాల్గొన్నారు.

## నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పున్నా కైలాష్ నేతకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ ఘన సన్మానం





**గట్టుప్పల్ ప్రభాత సూర్య, 23:** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన ఉద్యమ స్ఫూర్తి కలిగిన, బడుగు బలహీన వర్గాలకు ప్రాముఖ్యతనిచ్చే మునుగోడు నియోజకవర్గానికి చెందిన బీసీ సీనియర్ నేత పున్నా కైలాష్ నేత ను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ ఘనంగా సన్మానించారు.రజాక్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేస్తూ పున్నా కైలాష్ నేతకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహ్మద్ రజాక్ మాట్లాడుతూ "నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పున్నా కైలాష్ నేతను నియమించడం పట్ల పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉద్యమ కాలంలో విద్యార్థి నాయకుడిగా కీలక పాత్ర పోషించిన కైలాష్ నేత, బడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం పని చేసిన నాయకుడు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మునుగోడు నియోజకవర్గ నాయకులు మహ్మద్ జావీద్, మాజీద్, సద్దాం, తౌఫిక్ పాల్గొన్నారు.

## ఖుదాబక్షపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



**మర్రిగూడ ప్రభాత సూర్య, నవంబర్ 23:** మర్రిగూడ మండలం ఖుదాబక్షపల్లి గ్రామంలో ఈరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, "18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా చీరలకు అర్హులే. అందువల్ల ప్రతి మహిళా సోదరి తమ ఆధార్ కార??్డతో వచ్చి చీరలు స్వీకరించి, ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలి" అని కోరారు. గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చీరలు స్వీకరించారు. కార్యక్రమం శాంతియుతంగా, వేడుక వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఊరు పక్కజంగయ్య , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందుల పాండు, పోతురాజు ఆంజనేయులు, బుర్కలి రాములు, మాధగోని అశోక్, మాధగోని లింగస్వామి, అయితగోని జంగయ్య, చింతల నిరంజన్, తందారురుపల్లి లక్ష్మయ్య, బట్టు నాగేష్, వి.బి.కే.లు రమాదేవి, మాధగోని వనజ, మాధగోని యమునా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల ఎన్నికలు-ఆవశ్యకత



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 23:** చదువుకుంటూనే సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకుంటూ అసాంఘిక శక్తులపై పోరాటం చేసేవాడు విద్యార్థి. అతని నిస్వార్థపు ఆలోచనలు, చర్యలు దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదం చేస్తాయి. తెలంగాణ రాష్ట్ర విద్యాకమిషన్ తన సిఫారసులలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, అప్పుడే యూనివర్సిటీలు ప్రజాస్వామ్య భావాలతో ఉంటాయని తన నివేదికలో పేర్కొంది. దీంతో రాష్ట్రంలో మళ్లీ విద్యార్థి సంఘాల ఎన్నికల గురించి చర్చ మొదలైంది. తెలంగాణాలో ఉన్నత, సాధారణ విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు గత దశాబ్దంగా నిలిచిపోయిన స్థితి ఎవరికీ తెలియని విషయం కాదు. విద్యార్థుల రాజకీయ శక్తిని చూసి భయపడే ప్రభుత్వాలు, యూనివర్సిటీలు ఈ ఎన్నికలను నిషేదించడం వలన క్యాంపసుల్లో ప్రజాస్వామ్య వాతావరణం క్షీణించింది. విద్యార్థి సంక్షేమానికి, విద్యా నాణ్యతకు, క్యాంపస్ హక్కుల రక్షణకు ఎన్నికైన ప్రతినిధులు అవసరమన్న వాస్తవం మరింత స్పష్టమవుతున్నది.

విద్యార్థి సంఘాలు అనేవి కేవలం రాజకీయ పోటీ వేదికలు కాదు, అవి విద్యార్థుల ప్రతిరోజు సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య వేదికలు. హాస్టల్, ఫీజులు, ట్రాన్స్పోర్ట్, ప్రయోగశాల సామగ్రి, భద్రత, లైబ్రరీ సదుపాయాలు, స్కాలర్షిప్లు వంటి అనేక అంశాలు ఎన్నికైన సంఘాలు ఉన్నప్పుడు మాత్రమే పారదర్శకంగా చర్చలకు వస్తాయి. ప్రధానంగా రాష్ట్రంలో ఎన్నికలను నిషేధించిన తర్వాత విద్యారంగంలో అనేక మార్పులొచ్చాయి. విద్యార్థి సమస్యలు అణచివేయబడ్డాయి. యూనివర్సీ టీలు, విద్యలో ప్రభుత్వాల ఏకపక్ష నిర్ణయాలు పెరిగాయి. క్యాంపసుల్లో భయానక వాతావరణం పెరిగింది. విద్యరంగంలో పెరుగుతున్న ప్రయివేటి కరణ, విద్య వాణిజ్యకరణ వ్యతిరేకంగా స్వరాలు బలహీనపడ్డాయి. ప్రతి ప్రభుత్వానికి విద్యార్థి నాయకత్వంపై ఒక భయం ఉంటుంది. ఎందుకంటే క్యాంపసంల్లో చైతన్యం పెరిగితే, అది ప్రభుత్వ,ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తుందని. తెలంగాణలో కూడా అదే జరిగిందన్నది వాస్తవం. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల నుంచి, విద్యా బడ్జెట్ కోతల వరకు అనేక అంశాలపై విద్యార్థి లోకం వీధుల్లోకి రాకుండా నిలుపుదల చేయడానికి ఎన్నికలను రద్దుచేసింది. క్యాంపసుల నుండే అనేక మంది విద్యార్థి

నాయకులు దేశ రాజకీయాల్లో నాయకులుగా ఎదిగారు. యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘ నేతలుగా ఎదిగిన అనేకమంది దేశానికి ప్రధానులు, రాష్ట్రపతులు, ఆయా రాష్ట్రాలకు సీఎంలుగా ప్రజలకు సేవలందించారు. ప్రస్తుతం సెంట్రల్ వర్సిటీలు, కొన్ని రాష్ట్ర విశ్వవిద్యా లయాల్లో తప్పితే ప్రభుత్వాలు విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించడంలేదు. దీంతో సమాజానికి, దేశానికి నిస్వార్థంగా పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు. 1980-85 మధ్యకాలంలో వివిధ రాష్ట్రాల్లోని విశ్వ విద్యాలయాల్లో జరిగిన కొన్ని హింసాత్మక సంఘటనల వల్ల విద్యార్థి సంఘ ఎన్నికలను ప్రభుత్వాలు రద్దుచేశాయి. తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం మాజీ ఎన్నికల అధికారి జె.ఎం. లింగ్దో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. 2006 సెప్టెంబర్లో ఆ కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూనివర్సిటీలకు, కాలేజీలకు సుప్రీం కోర్టు సూచించింది. దీంతో కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లోని వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎనభయ్యవ దశకంలో విద్యార్థి సంఘం ఎన్నికలు విద్యార్థుల ఆలోచనలను మెరుగుపరిచి, అభివృద్ధి వైపు నడిపించాయి. విద్యాసంస్థల్లో ఈ ఎన్నికల నుంచి ప్రేరణ, చైతన్యం పొంది రాజకీయాలలోకి వచ్చిన అనేక మంది సాధారణ విద్యార్థులు నేడు భారత పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థలో తమ ప్రభావాన్ని

చూపుతున్నారు. అయితే 1988లో ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ నిజాం కళాశాలలో రెండు విద్యార్థి గ్రూపుల మధ్య ఘర్షణలో దేవేందర్ యాదవ్ అనే విద్యార్థి హత్య జరిగిందనే నెపంతో అప్పటి పాలకులు 6 ఎన్నికలపై నిషేధం విధించారు, విద్యార్థి సంఘ ఎన్నికల జరిగిన కాలంలో విద్యార్థులందరూ సామాజిక స్పృహతో చైతన్యంగా ఉండేవారు, నాణ్యమైన విద్యాబోధన డిమాండ్ చేయడంతో పాటు కాలేజీ, హాస్టల్ ఫీజులు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటం చేసేవారు. విద్యా ప్రయివేటీకరణకు, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిచేవి. ప్రశ్నించేతత్వం ప్రతి విద్యార్థిలో ఉండటంతో విద్యా సంస్థలు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. అటు సామాజిక ఉద్యమాల్లోనూ విద్యార్థులు కీలకపాత్ర పోషించేవారు. నేడు విద్యార్థి ఎన్నికలు లేకపోవడంతో వారి డిమాండ్లను లేవనెత్తడం, ఆయా యాజమాన్యాలను, ప్రభుత్వాలను సంప్రదించి, పరిష్కరించడం సవాలుగా మారింది. కొన్నేందుగా తెలంగాణ యూనివర్శిటీలు, కళాశాలలకు సరైన నిధుల కేటాయింపులు లేక ? మౌలిక సదు పాయాలందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రొఫెసర్ల నియామ కాలు లేవు. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కూడా అంతే. దీంతో యూనివర్సిటీలలో విద్యాబోధన నిలిచిపోయి పరిశోధనలు కుంటు పడ్డాయి. యూనివర్సీటీల ప్రతిష్ట మసకబారుతోంది.ప్రతి ఏడాది జరిగే విద్యార్థి సంఘం ఎన్నికల్లో అనేక సమస్యలు చర్చకు వస్తాయి. వివిధ బావజాలాల మధ్య స్నేహపూర్వక చర్చ-ఘర్షణ ఉంటుంది. ఇది గమనిస్తూ ఎన్నికల్లో పాల్గొనే సాధారణ విద్యార్థులు కూడా సమాజం పట్ల కొంత జ్ఞానాన్ని పెంపొందించుకొని మార్పు వైపు ప్రయాణించేవారు. విద్యార్థుల హక్కులకై, వారి సమస్యల పరిష్కారానికి యాజమాన్యాలతో, పాలక ప్రభుత్వాలతో నిత్యం సంప్ర దింపులు, పోరాటం కొనసాగడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందేవి. బహుజన సమూహాల విద్యార్థులు నాయకులుగా ఎదిగేవారు. ఇది ఇష్టం లేని పాలక వర్గాలే ఈ మూడున్నర దశాబ్దాలుగా ఎన్నికల వైపు తొంగిచూడటం లేదు. పైగా నిషేధాన్ని విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) కొనసాగిస్తూనే ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను, సంఘాలను అణచివేస్తున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి విద్యార్థుల పోరాటాలతోనే ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని, విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఒకవైపు విద్యార్థి సంఘం ఎన్నికలపై నిషేధాన్ని కొనసాగిస్తూ, మరోవైపు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలనడం మోసం చేయడమే. తక్షణమే విద్యార్థి ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి దృష్టి సాదించాలి. అందుకు గతంలో భారత మాజీ ఎన్నికల అధికారి కె.యం లింగ్డో కమిటీ సూచనలు పాటిస్తూ, విడుదల చేసిన మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలి.దేశంలో విద్యా ప్రయివేటీకరణ వేగవంతమ పుతున్నది. ఫీజుల దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నది. ప్రయివేటు యూనివర్సిటీల ఏర్పాటుకు మొగ్గుచూపు తున్నది. నిరుద్యోగం, కులం, మతం, ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం కూడా ఈ పదకొండేండ్ల కాలంలో పరిపాటిగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగుతున్నాయి. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కనీసం వారి హక్కుల కోసం గళం ఎత్తలేని అచేతన స్థితిలో ఉంటున్నాయి. విద్యార్థి సంఘం ఎన్నికల అంశం తెరమీదకు వచ్చినప్పుడల్లా పాలకవర్గాలు, ఆయా యూనివర్సిటీల యాజనూ న్యాలు శాంతిభద్రతల అంశాన్ని సాకుగా చూపు తున్నాయి. శాంతిభద్రతలే సమస్యైతే సాధారణ ఎన్నికలు ఎలా నిర్వహిస్తున్నారు? ఇప్పటికైనా విశ్వ విద్యాలయాలు, కాలేజీల్లో ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యానికి అవసరమైన ప్రజా నాయకులను, సామాజికవేత్తలను దేశానికి అందించవలసిన ఆవశ్యకత ఉన్నది..



## పగిల్లా శంకరయ్య కుటుంబానికి కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షుడు కుండే వెంకటేశం ఆర్థిక సహాయం

**గట్టుప్పల్ ప్రభాత సూర్య 23 :** గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పగిల్లా శంకరయ్య కుటుంబాన్ని రాష్ట్రీయ కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షుడు కుండే వెంకటేశం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుండే చంద్రయ్య, ఎం.డి. అరిఫ్, ఖమ్మం నరేష్, చిలువేరు అయోధ్య, పవన్, శంకర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2.80 లక్షల కోట్ల అప్పులు

## 23 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల 30 వేల కోట్ల అప్పులు

## అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోతున్నాయో ప్రజలకు చెప్పాలి:కెటిఆర్

**హైదరాబాద్, ప్రభాత సూర్య 23 :** బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అప్పుల మధ్య ఉన్న తేడాను కెటిఆర్ వివరించారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రతి పైసా ద్వారా ఆస్తులను సృష్టిస్తే ఈ ప్రభుత్వం మాత్రం అప్పుల సునామిని సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తుందని మండిపడ్డారు. పార్లమెంట్ లెక్కల ప్రకారం పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 2.80 లక్షల కోట్ల అప్పులు తీసుకువస్తే, 23 నెలల కాలంలోనే దాదాపు రెండు లక్షల 30 వేల కోట్ల అప్పులను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని అన్నారు.ఆనాడు మిషన్ భగీరథ, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి మిషన్ కాకతీయ వేలకోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం వంటి అనేక ఉత్పాదక ఆస్తులను సృష్టించిందని తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం ఎలాంటి కొత్త పథకం లేకుండానే, ఒక్క ప్రాజెక్టు ప్రారంభం కూడా చేయకుండానే, కనీసం మౌలిక వసతుల కోసం ఒక్క ఇటుక పేర్చకుండానే రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకువచ్చి ఏం చేసిందని ప్రశ్నించారు. అక్టోబర్ నెల కోసం విడుదల చేసిన కాగ్ నివేదికతో వడ్డీల వాదనలో డొల్లతనం బయటపడటంతో, ఇంత భారీ మొత్తంలో చేస్తున్న అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోతున్నాయో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వడ్డీల పేరుతో పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, వాస్తవానికి ఈ అప్పులన్నింటినీ తమ అనుచరులు, మధ్యవర్తులు, ఢిల్లీకి మూటలను పంపడానికే ఉపయోగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 'స్కాంగ్రెస్ ఎటిఎం' గా మార్చారని విమర్శించారు. ఇన్ని రోజులు వడ్డీల కోసమే అప్పులు చేస్తున్నామని కాంగ్రెస్ వాళ్ళు చెప్పుకొచ్చినా, కాగ్ నివేదికతో మరోసారి వాదనలోని డొల్లతనం బట్టబయలైనందున, ఈ అప్పులన్నీ దేని కోసం చేశారో వెంటనే ప్రజలకు వివరించాలని అన్నారు.

